## ఆలయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా వేణుగోపాల్

కడ్తాల్, ఫిబ్రవరి 7 : మండల కేంద్రంలోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల కార్య నిర్వహక అధ్యక్షుడిగా కడ్తాల్ గ్రామ మాజీ సర్పంచ్ తిరునగరి వేణుగోపాల్ నియమితులయ్యారు. బుధవారం గ్రామంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఫిబ్రవరి నెలలో నిర్వహించే లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కార్యనిర్వహకుడు వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరుగుతాయని సమావేశంలో నిర్ణయించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహారెడ్డి, సభ్యులు భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చందోజీ, జంగారెడ్డి, హన్మానాయక్, శాయిరెడ్డి, వెంకటేశ్, యాదయ్య, రాఘవేందర్, రవీందర్ రెడ్డి, రఘుపతిరెడ్డి, మల్లేశ్‌గౌడ్, వెంకటయ్య, నాగార్జున్, మహేశ్, నాగరాజు, శేఖర్, విజయ్, అర్చకు లు శ్రీధర్, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు

## ఐటీఐ విద్యార్థులకు ఉద్యోగ మేళా

షాద్‌నగర్‌రూరల్, ఫిబ్రవరి 7 : ఐటీఐలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు వివిధ (ఎంఎస్‌డీఈ, డీఈఅండ్‌టీ) పరిశ్రమల ఉత్తర్వుల ప్రకారం ఈనెల 12న లింగారెడ్డిగూడ గ్రామ శివారులోని ఐటీఐ కళాశాలలో ఉదయం 10 గంటలకు ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఐటీఐ విద్యార్థులు అప్రెంటిస్‌షిప్ మేళాలో రిజిస్ట్రేషన్ చేసుకొని, అన్ని ధ్రువపత్రాలతో విచ్చేయాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నిబంధనలు పాటించాలి

షాద్‌నగర్, ఫిబ్రవరి7: ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే శాఖా పరమైన కఠిన చర్యలు తప్పవని షాద్‌నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీంద్రనాయక్ వాహనదారులు, డ్రైవర్లను హెచ్చరించారు. బుధవారం షాద్‌నగర్ చౌరస్తాలో వాహనాల తనిఖీ నిర్వహించి, క్షేత్రస్థాయిలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని చెప్పారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయండి

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 7 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నంలో అన్నిశాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రానున్న వేసవిలో గ్రామాల్లో ఎలాంటి తాగునీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్తగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. పెరుగుతున్న జనాభాకనుగుణంగా ఎంతనీరు అవసరముందో ముందుగానే గుర్తించాలని, ఈ మేరకు వాటర్‌గ్రిడ్ అధికారులతో మాట్లాడి అవసరమైన విధంగా తాగునీరు తీసుకువచ్చేందుకు కృషిచేస్తామన్నారు. వేసవిలో లోవోల్టేజీ సమస్య రాకుండా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. లోవోల్టేజీ సమస్య ఉన్న గ్రామాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని, ఇందుకోసం అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సానిటైజేషన్ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు ప్రజలు, రాజకీయ నాయకులను సమన్వయం చేసుకుని ఈ మిషన్‌ను పూర్తి చేయాలని సూచించారు. ఎక్కడకూడా గ్రామాల్లో పరిశుభ్రత పాటించకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛమైన వాతావరణంలో విద్యార్థులు విద్యనభ్యసించేందు కోసం పాఠశాలలను రిపేరింగ్ చేయించటంతో పాటు భవనాలకు రంగులు వేయించేందుకు అధికారులు నివేదిక తయారు చేయాలని కోరారు. గ్రామాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన శానిటైజేషన్ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు బహుమతులు అందజేస్తామన్నారు.

### గంజాయిపై ఉక్కుపాదం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గంజాయికి ఆస్కారం లేకుండా పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్‌శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందుకెళ్లాలన్నారు. ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో ఇంజినీరింగ్ కళాశాలలు అధికంగా ఉన్నందున, ఈ కళాశాలలు, ప్రైవేటు హాస్టళ్ల వద్ద గంజాయి విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గంజాయి స్మగ్లింగ్‌పై అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్‌శాఖ ఈ విషయంపై కఠినంగా వ్యవహరించి ఇబ్రహీంపట్నం ప్రాంతంలో గంజాయికి ఆస్కారం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీలు కృపేశ్, నర్మద, ఉపాధిహామీ అడిషనల్ పీడీ నీరజ, ఎంపీడీవోలు విజయలక్ష్మి, శ్రీనివాస్, వెంకటమ్మ, తహసీల్దార్లు అన్వర్, సాగర్, శ్రీకాంత్‌రెడ్డి, ఏవోలు వరప్రసాద్, సందీప్, జ్యోతిశ్రీతో పాటు ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి

తుర్కయంజాల్ : తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 7, 8, 9, 10, 20 వార్డుల్లో రూ.3.18 లక్షలతో సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశల వారీగా సమస్యలను పరిష్కరించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగిస్తామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలన్నారు. అనంతరం వివిధ కాలనీ వాసులు తమ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ, వైస్ చైర్‌పర్సన్ హరిత, మున్సిపాలిటీ కమిషనర్ శ్రీకాంత్, కౌన్సిలర్లు మర్రి మాధవి, కుంట ఉదయశ్రీ, రెవెల్లి హరిత, కొత్తకుర్మ మంగమ్మ, కోశికె ఐలయ్య, సునీల్, మేతరి అనురాధ, డీఈ సత్యనారాయణ, ఏఈ మల్లికార్జున్, టీపీవో అలీ పాషా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సూర్యాపేట మున్సిపాలిటీని సందర్శన



పొడి చెత్తను రీసైక్లింగ్ చేసే యంత్రాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ ప్రజాప్రతినిధులు

షాద్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 7: షాద్‌నగర్ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసి ఆదర్శంగా మార్చుకుందామని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్ అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీని బుధవారం స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కమిషనర్ రామాంజులరెడ్డితో షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ప్రజాప్రతినిధులు కలిసి సందర్శించారు. సూర్యాపేట మున్సిపాలిటీలోని డంపింగ్‌యార్డు, మురుగునీటిని శుద్ధి చేయడం వంటి వాటితో పాటు ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. మున్సిపాలిటీలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తూ తడి చెత్తతో ఎరువు తయారు చేయడం, పొడి చెత్తను రీసైక్లింగ్ చేసి తిరిగి ఉపయోగించే విధంగా వివిధ వస్తువులు తయారు చేయడం, మురుగునీటిని శుద్ధి చేయడం, అభివృద్ధి కార్యక్రమాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. మినీ ట్యాంక్ వద్ద బోటింగ్ చేస్తూ పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిర్లు కొందూటి మహేశ్వరి, అగ్గనూరు విశాల, చెట్ల పావని, పిల్లి శారద, ప్రేమలత, మానస, నడికూడ సరిత, జూపల్లి కౌసల్య, లత, శ్రీనివాస్, రాజేశ్వర్, శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, అంతయ్య, నర్సింహ, జీ.టీ శ్రీనివాస్, నందీశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్‌పాసులు అందజేత



బస్‌పాస్‌లను అందజేస్తున్న ఎంపీపీ నక్షత్రం, అధికారులు

మొయినాబాద్, ఫిబ్రవరి 7 : మండల పరిషత్ కార్యాలయంలో దివ్యాంగులకు ఆర్టీసీ ఉచిత బస్‌పాస్‌లను ఎంపీపీ నక్షత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నాయన్నారు. దివ్యాంగులకు ఇందిరమ్మ ఇంటి స్థలం ఇచ్చి ఉచితంగా నిర్మించి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంధ్య, అజీజ్‌నగర్ ఎంపీటీసీ దర్గ సుజాత, దివ్యాంగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు నరసింహచారి, నాయకులు సురేశ్, హైదరాబాద్-1 డిపో మేనేజర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్

ఆమనగల్లు, ఫిబ్రవరి 7: బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ అని సేవాలాల్ ఘడ్ బంజారా కమిటీ నాయకులు అన్నారు. సేవాలాల్ మహరాజ్ బోధనలు బంజారా జాతి పురోగమించడానికి ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలో సేవాలాల్ ఘడ్ బంజారా కమిటీ నాయకులు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల గురించి ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ ఘడ్ బంజారా కమిటీ నాయకులు మాట్లాడుతూ ఈ నెల 25న ఆమనగల్లు పట్టణంలో నిర్వహించే సేవాలాల్ జయంతి వేడుకలు, బహిరంగ సభ, భారీ ర్యాలీకి నియోజకవర్గంలోని అన్ని మండలాల గిరిజనులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశానికి సేవాలాల్ ఘడ్ బంజారా కమిటీ నాయకులు దశరథ్‌నాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, రవీందర్‌నాయక్, కృష్ణానాయక్, శంకర్‌నాయక్, మల్లేశ్‌నాయక్, పాండు, శంకర్, సురేశ్, నరేశ్, రాములు, పురుషోత్తం, భాస్కర్, రాజేశ్, కుమార్, సురేశ్ పాల్గొన్నారు.

## ప్రత్యేకాధికారులు అందుబాటులో ఉండాలి



ప్రత్యేకాధికారులతో సమావేశమైన ఎంపీపీ కమ్లీమోత్యానాయక్

కడ్తాల్, ఫిబ్రవరి 7: గ్రామాలకు ప్రభుత్వం నియమించిన ప్రత్యేకాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ గ్రామాలకు నియామకమైన ప్రత్యేకాధికారులతో ఆమె ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రత్యేకాధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రత్యేకాధికారాలు ప్రభుత్వ ఆదేశానుసారం పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, రాములుగౌడ్, ఉమావతి, ఎంపీవో మధుసూదనాచారి పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

కడ్తాల్, ఫిబ్రవరి 7: శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. తలకొండపల్లి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్‌ను బుధవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రఘు, దేవుని పడకల్ ఎస్ఎంసీ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, నాయకులు స్వామిగౌడ్, సాయిరామ్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి

షాబాద్, ఫిబ్రవరి 7: మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో సర్దార్‌నగర్ గ్రామస్తులు కలిశారు. గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీ భవనం నిర్మాణానికి నిధులు అందించాలని కోరగా...వెంటనే స్పందించిన జడ్పీటీసీ రూ.6లక్షల ప్రభుత్వ నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామాల్లో ప్రజలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. జడ్పీటీసీని కలిసిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ మునగపాటి నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు రాంమ్మోహన్‌గుప్తా, హరీశ్, శశాంక్‌రెడ్డి, శేఖర్, బాల్‌రాజ్, ఆంజనేయులు, లింగం, యాదయ్య తదితరులున్నారు.



జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డిని కలిసిన సర్దార్‌నగర్ గ్రామస్తులు

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ఆమనగల్లు, ఫిబ్రవరి 7 : పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థినులకు బోధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కౌన్సిలర్ గీత, కమిషనర్ రవీందర్‌రెడ్డి

పెద్దఅంబర్‌పేట, ఫిబ్రవరి 7: వార్డులో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు కౌన్సిలర్ జోర్క గీత అన్నారు. బుధవారం మున్సిపాలిటీ 20వ వార్డు పరిధి కుంట్లూరు శ్రీనగర్‌కాలనీలో సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ పనులకు కమిషనర్ ఎస్ రవీందర్‌రెడ్డితో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రంగారెడ్డితో మాట్లాడి వార్డు అభివృద్ధి కోసం మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌శేఖర్‌రెడ్డి, శ్రీరాములు, చిరంజీవి, కొండల్‌గౌడ్, సురేశ్, రామలింగం, శ్రీనివాస్, శంకర్ బాలకృష్ణ, అంజయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టజీవులకు అండగా సీపీఐ



జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి తదితరులు

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 7 : కష్టజీవులకు అండగా ఉండేది భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కందవాడలో గ్రామ కార్యదర్శి బలవంత్ రెడ్డి అధ్యక్షతన పార్టీ జెండాను ఆవిష్కరించారు. మోదీ ప్రభుత్వం వచ్చాక పేదరికం, నిరుద్యోగం పెరిగిందని ఆయన విమర్శించారు.

### నూతన కమిటీని ఎన్నిక

గ్రామ శాఖ కార్యదర్శిగా బండ ఎలిషా, సహాయ కార్యదర్శిగా రాయిని యాదమ్మ, ఎర్ర బీరప్ప, సత్తయ్య, బాలరాజు, సభ్యులుగా లత, రాములమ్మ, ఎర్ర యాదయ్య, రామచంద్రయ్య, వినోద్, ఎర్రగోపాల్, మల్లేష్, బుచ్చయ్య, భాగ్యమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభులింగం, కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, పార్టీ మండల కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎండీ మక్బుల్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్ షురూ

- కలుపు మొక్కల తొలగింపు, రోడ్ల శుభ్రం
- కార్యక్రమాన్ని పరిశీలించిన అధికారులు



నందిగామ : పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్

షాబాద్, ఫిబ్రవరి 7: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మల్లారెడ్డిగూడ ప్రత్యేకాధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శారద అన్నారు. బుధవారం మండల పరిధిలోని మల్లారెడ్డిగూడ, సీతారాంపూర్, ముద్దెంగూడ గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అదే విధంగా మండలంలోని 41 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు పారిశుద్ధ్య పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రోడ్లను శుభ్రం చేయడం, కలుపు మొక్కల తొలగింపు, తాగునీటి పైపులైన్ల లీకేజీలు, హరితహారం మొక్కల సంరక్షణ తదితర పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

### శానిటైజేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

శంకర్‌పల్లి : గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు గ్రామాల్లో శానిటైజేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో వెంకయ్య అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, పంచాయితీ కార్యదర్శులతో వారాంతపు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో గ్రామాల్లో నీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో మొక్కలను విరివిగా నాటాలన్నారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినందున ప్రత్యేక అధికారులు ప్రజల సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. సమావేశంలో ఎంపీవో గీత, ఏపీవో నాగభూషణం పాల్గొన్నారు.

**అబ్దుల్లాపూర్‌మెట్ :** గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలనే లక్ష్యంతో వారం రోజుల పాటు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన పనులను విజయవంతం చేయాలని ఎంపీపీ బుర్ర రేఖ, ఎంపీడీవో మమతాబాయి అన్నారు. మండలంలోని గ్రామాల్లో చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ నెల 14వ తేదీ వరకు కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో ఆయ పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

**మొయినాబాద్ :** గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగడంతో మొదటి రోజు ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు దగ్గర ఉండి గ్రామ పంచాయతీ సిబ్బందిచే రోడ్లను శుభ్రం చేయించారు. కలుపు మొక్కలను తొలగించారు.

**నందిగామ :** అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్ అన్నారు. నందిగామ మండల కేంద్రంలో ఎంపీటీసీలు, అధికారులతో కలిసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు చంద్రపాల్‌రెడ్డి, కొమ్ము కృష్ణ, దేపల్లి కుమారస్వామిగౌడ్, ఎంపీడీవో బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కడ్తాల్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతోపాటు పరిధిలోని గ్రామాల్లో ప్రత్యేకాధికారులు చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. గ్రామాల్లోని కాలనీల్లో చెత్తాచెదారాన్ని తీసివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. కాలనీల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ ముంతాజ్, ఎంపీవో మధుసూదనాచారి, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు లాయక్‌అలీ, రామచంద్రయ్య, శ్రీనివాస్, వెంకటేశ్, గణేశ్, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

**యాచారం :** పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. మండలంలోని చౌదర్‌పల్లి, యాచారం గ్రామాల్లో బుధవారం పారిశుధ్యం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు రోడ్లను చీపురులతో శుభ్రం చేశారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చారు. అనంతరం యాచారంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా కొనసాగుతున్న భూ చదును సంబంధించిన పనులను ఎంపీడీవో ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ అధికారులు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

### పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

కొత్తూరు : పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వైస్ ఎంపీపీ శోభలింగం నాయక్ అన్నారు. మండలంలోని పెంజర్ల, కొడిచెర్లతండా, మల్లాపూర్ తండా, తీగాపూర్, గూడూరు, మక్తగూడ, ఎస్‌బీపల్లి, సిద్దాపూర్, కొడిచెర్ల, తీగాపూర్ గ్రామాల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తూరు మండలంలోని ఇన్ముల్‌నర్వలో జరిగిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో వైస్ ఎంపీపీ శోభలింగంనాయక్ పాల్గొన్నారు. న్ముల్‌నర్వలో ఎంపీడీవో శరత్‌చంద్రబాబుతో కలిసి వైస్ ఎంపీపీ గ్రామంలో కలియతిరిగి పరిశీలించారు. కొడిచెర్ల తండాలో జరిగిన డ్రైవ్‌లో ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, ఇన్‌ముల్‌నర్వలో అగ్గి రవికుమార్‌గుప్తా అయితే గ్రామాల్లో ప్రత్యేక అధికారులతో పాటు మాజీ సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.



కడ్తాల్ : పారిశుద్ధ్య నిర్వహణలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు



షాబాద్ : రోడ్డును శుభ్రం చేస్తున్న కార్మికులు

## ఘనంగా రథోత్సవం



చేవెళ్లటౌన్, ఫిబ్రవరి 7: చేవెళ్లలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిగాయి. గోవింద నామ స్మరణతో దేవాలయం మార్మోగింది. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ఇబ్రహీంపట్నంరూరల్, ఫిబ్రవరి 7 : పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఇబ్రహీంపట్నం సాగర్‌రహదారిపై ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు కందాడి శ్రీరామ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతుందని అన్నారు. నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సంజీవరెడ్డి, జగదీశ్, సాయికిరణ్, సందీప్, మహేందర్, మైలారం పవన్, నవీన్, చరణ్ పాల్గొన్నారు.

## ఆశయ సాధనకు కృషి చేయాలి



మాతా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సమతా సైనిక్‌దళ్ జిల్లా అధ్యక్షుడు రామస్వామి తదితరులు

షాబాద్, ఫిబ్రవరి 7: మాతా రమాబాయి అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సమతా సైనిక్‌దళ్ జిల్లా అధ్యక్షుడు మాచన్‌పల్లి రామస్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మాతా రమాబాయి అంబేద్కర్ 126 జయతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కృష్ణ, మల్లేశ్, రాంచందర్, వెంకటేశ్, బాల్‌రాజ్, బ్యాగరి శంకర్, దామోదర్, చందు, నర్సింహులు, ప్రవీణ్, అనీల్, బుచ్చన్న, క్యామ సాయి విద్యార్థులు పాల్గొన్నారు.